


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శనివారం 30 మే 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2




## ఏలిమినేటి పుష్పాలత దశదిన కర్మకు హాజరైన సర్వోత్తమ్ రెడ్డి







-కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ డీసీసీ ఉపాధ్యక్షుడు ఏలిమినేటి అజయ్ కుమార్ సతీమణి కీ.శే. ఏలిమినేటి పుష్పాలత దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్, హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుష్పాలత మృతి బాధాకరమని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు తాడూరి లింగయ్య, ప్రముఖ వ్యాపారవేత్త చలపతిరావు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ సంద్రపాటి విజయ్ కుమార్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పడిదల రవి, చెంచల నిఖిల్, యపాల వెంకట్ రెడ్డి, అంబెడ్కర్, ఉగ్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## యువత వ్యాపార రంగంలోకి రావాలి

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి


యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించు కోవాలని తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి చెందాలంటే యువత పారిశ్రామిక రంగంలో రాణించాలని, దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు, ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో ముందుకు రావాలని కోరారు. వ్యాపార కేంద్రాలు, పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి, వ్యాపార నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటనే అంశాలపై చాలా మంది యువతకు సరైన అవగాహన లేదని పేర్కొన్నారు. అలాంటి వారికి మార్గనిర్దేశం చేయడంలో మిక్కి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. విజయం సాధించిన పారిశ్రామికవేత్తల అనుభవాల నుంచి స్ఫూర్తి పొందడంతో పాటు, వ్యాపారంలో ఎదురైన వైఫల్యాల నుంచి కూడా గుణపాఠాలు నేర్చుకోవాలని సూచించారు. యువతలో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించి వారిని సమర్థ ఎంటం్రెప్రెన్యూర్లుగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. పరిశ్రమల స్థాపనలో అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిబద్ధత, కృషి, సంకల్పం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని యువతకు సందేశం ఇచ్చారు.సదస్సులో ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలు, యువత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షులు తక్కిళ్ళ విప్లవ గాంధీ, టీఎస్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, ప్రచార కార్యదర్శి ఉమాపతి, కోశాధికారి శ్రీనివాసరాజు, డైరెక్టర్ దుబ్బా నాగేశ్వర్, మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత, సురేష్ కుమార్, నాగేంద్ర గౌడ్, రవివర్మ,శోభారాణి తదితరులు ఇతరులు పాల్గొన్నారు



## కుటుంబానికి అండగా నిలిచిన పటేల్ రమేష్ రెడ్డి

-మోదింపురంలో ఊట్కూరి సైదులు చిత్రపటానికి నివాళి

భానుపురి /చివ్వేంల



సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వేంల మండలం మోదింపురం గ్రామంలో శుక్రవారం ఊట్కూరి సైదులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినట్లు పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో నాయకులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నేరెళ్ళ మధు గౌడ్, మోదింపురం సర్పంచ్ సునీత ప్రసాద్, మేగ్యతండ సర్పంచ్ రాజు నాయక్, ధరవత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ, విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

నిరుద్యోగ, విద్యార్థులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా భారీ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం సిగ్గుచేటని, తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని అన్నారు. లేనిపక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం దుర్మార్గమని విమర్శించారు. ప్రభుత్వం మాటలు నీటిపై రాతల్లా మిగులుతున్నాయే తప్ప అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. త్వరలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజబోయిన సుమన్, మంద శివ, బండి సాయిచరణ్, గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధురాలు కనపర్తి

### అనసూయమ్మ జ్ఞాపకార్థం అన్నప్రసాద కార్యక్రమం



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 37వ వార్డు వాణిజ్య భవన్ సెంటర్‌లో నివాసం ఉంటున్న స్వతంత్ర సమరయోధురాలు కనపర్తి అనసూయమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు అన్నప్రసాదం 1000 మందికి పంపిణీ చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి పరిసర ప్రాంతాల ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై అనసూయమ్మకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో అనసూయమ్మ చేసిన సేవలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె సేవా స్ఫూర్తిని కొనసాగించే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో సేవా భావం పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల అరుణ ,మేఘరాజు జ్ఞాన కుమారి, కంచర్ల సరళ, కనపర్తి మాధవి, కనపర్తి సాయి నితిన్, ప్రత్యూష, దాసరపు సాయి కృష్ణ, అనూష కంచర్ల శ్రీకాంత్ , తదితర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయండి



భానుపురి /చివ్వేంల

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం చివ్వేంల మండలం వలభాపురం లోని జగన్మాత పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీ ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడింగ్ చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కలెక్టర్ వెంట చివ్వేంల తహసిల్దార్ చంద్రశేఖర్, రైస్ మిల్ యజమాని జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశాం

**-టౌన్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య వెల్లడి**

భానుపురి /సూర్యాపేట టౌన్




మహిళ మెడలోని 18 గ్రాముల బంగారు పుస్తెలతాడును దోచుకున్న ఆటో డ్రైవర్‌ను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు సూర్యాపేట టౌన్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన చివ్వెంల మండల కేంద్రానికి చెందిన 65 ఏళ్ల మహిళ ధనలక్ష్మి సూర్యాపేట ఖమ్మం అండర్‌పాస్ వద్ద వాహనం కోసం ఎదురుచూస్తుండగా ఆటో డ్రైవర్ ఆమెను ఆటోలో ఎక్కించుకున్నాడన్నారు. అనంతరం ఖమ్మం రోడ్డులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి ఆమె మెడలో ఉన్న 18 గ్రాముల బంగారు పుస్తెలతాడును దొంగిలించి పరారైనట్లు వెల్లడించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా ఆటో నెంబర్ AP 24 TC 5480గా గుర్తించినట్లు తెలిపారు. ఆటో నెంబర్ ఆధారంగా నిందితుడు ఆత్మకూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన భూతం మహేష్ గా గుర్తించామని చెప్పారు. నిందితుడు సూర్యాపేట పట్టణంలోని శ్రీనివాస్ నగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి 18 గ్రాముల బంగారు పుస్తెలతాడు, ఆటోను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై వెంకన్న, సిబ్బంది శ్రీరాములు, రామనర్సయ్య, టెక్నికల్ టీంను ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అభినందించారు.

# యువత స్వయంకృషితో రాణించాలి







భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా యువత స్వయం కృషితో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ కాల్వ సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా నిర్వాహకులు డోగుపర్తి శివసాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నాని ప్రైవేట్ ఏసి థియేటర్ ను రెండో వార్డు కౌన్సిలర్ సయ్యద్ తన్వీరు హుస్సేన్ తో కలిసి ఆమె శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. నూతన టెక్నాలజీ కనుగుణంగా కొత్త హంగులతో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మనం వికాస వేదిక అధ్యక్షుడు, సుధా బ్యాంక్ ఎండి, పెద్దిరెడ్డి గణేష్, ఇండేన్ గ్యాస్ నిర్వాహకులు తోట శ్యాం ప్రసాద్ లు మాట్లాడుతూ ఈ థియేటర్ బర్త్ డే లకు, వివాహ వార్షికోత్సవాలు నిర్వహించుకొనుటకు అందమైన వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. నూతన టెక్నాలజీ కి మారుతున్న కాలానుగుణంగా మర్చిపోలేని కానుక ప్రైవేట్ థియేటర్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డోగుపర్తి శివసాయి సృజనాత్మకతతో కొత్త ఆలోచనలు వినోదం ఎంటర్టైన్మెంట్ కి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, డోగుపర్తి మల్లేష్, వెంకట నరసయ్య, చిన్న బాలకృష్ణ, లక్ష్మీ నరసయ్య, తెడ్ల పరమాత్మ, టి, లక్ష్మీనారాయణ, సాయి తేజ, రాచూరి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## కర్మకాండ భవన నిర్మాణం కొరకు ఐదు లక్షల విరాళము ప్రకటిస్తున్న


















**-ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించండి**
**-ఆర్య సంఘ అభివృద్ధికి కృషి చేస్తా**
**-ఆర్యవైశ్య పట్టణ అధ్యక్ష అభ్యర్థి కుక్కడపు శ్రీనివాస్**

భానుపురి/సూర్యాపేట టౌన్

ఈనెల 31న ఆదివారం జరిగే ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడి ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి అహర్నిశలు శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అభ్యర్థిగా పోటీచేస్తున్న కుక్కడపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి రవి మహల్ లో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తనకు అధ్యక్ష పదవి ఇస్తానని మాట తప్పారని, మా తండ్రి స్వాతంత్ర్య సమరయోధులుగా కుక్కడపు జానకి రామయ్య ఆర్యవైశ్యులందరికీ సుపరిచితుడని ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేశారని, వారి కుమారుడిగా నేను ముందుకొస్తున్నానని తనను ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. ఆర్యవైశ్యులు కొందరు కిరాయి ఇండ్లలో ఉంటూ నివసిస్తు, కుటుంబ సభ్యులు చనిపోతే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని దృష్టిలో ఉంచుకొని కర్మకాండల భవన్ నిమిత్తం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. పేద వైశ్యులకు, విద్యార్థులకు, పేద ఆర్యవైశ్య పిల్లల వివాహ ఖర్చులకు, కూడా తన వంతు ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు .మీ అందరి వాడిగా సేవా దృక్పథంతో ముందుకు వస్తున్నానని కావున మీ అమూల్యమైన ఓటుతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కుక్కడపు జానకి రామయ్య, రాచర్ల వెంకటేశ్వరరావు, పాల్వాయి రవికుమార్, ఈగ వెంకటేశ్వర్లు, వెంపటి అజయ్, కర్నాటి రవి, వాసా నరసింహారావు, కర్నాటి వంశీ, శ్రీకాకోళపు చలపతిరావు,రాము, పోలా రాధాకృష్ణ, యామా ప్రభాకర్, గుడుగుంట్ల విద్యాసాగర్ రావు, తల్లాడ సోమయ్య,,చక్కా లక్ష్మయ్య, బొమ్మిడి శ్రీను, మొరిశెట్టి రాజా, వనమా శంకర్, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో ఆదనపు కలెక్టర్ బి హరి సింగ్, ఎలక్షన్ సూపరింటెండెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గౌరీశంకర్

**-వరుసగా రెండవ సారి వరించిన పదవి**
**-మూడు దశాబ్దాలుగా ఆర్యవైశ్య సంఘాల సేవలో ప్రొద్దుటూరి**
**-ఉత్తర్వులు అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది**
**-మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్యుల్లో ఆనందం**

భానుపురి/ తొర్రూరు



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన ప్రొద్దుటూరి గౌరీశంకర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఉత్తర్వులు అందజేశారు. హైదరాబాదులోని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో శుక్రవారం గౌరీశంకర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. 30 ఏళ్లుగా ఆర్యవైశ్య సంఘం లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తూ నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన గౌరీశంకర్ కు రెండవసారి రాష్ట్ర కార్యవర్గ ఉపాధ్యక్షులుగా నియామకం పొందే అవకాశం లభించింది. మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తొలి అధ్యక్షునిగా జిల్లాలో అన్ని మండలాల్లో కార్యవర్గాల నియామకంతో పాటు పెద్ద ఎత్తున మహాసభ సభ్యత్వాలను నమోదు చేయించారు. గతంలో జిల్లాలో 2500 ఉన్న మహాసభ సభ్యత్వాలను అదనంగా 3500 పెరిగేలా కృషిచేసి ప్రస్తుతం ఆరు వేల మహాసభ సభ్యత్వాలు కలిగిన జిల్లాగా నిలిపారు. అన్ని మండలాల ఆర్యవైశ్య సంఘాల బాధ్యులతో సమన్వయం చేస్తూ రాష్ట్ర మహాసభ ఇచ్చిన కార్యక్రమాలతో పాటు జిల్లాలో తనదైన శైలిలో మహాసభ అభివృద్ధికి కృషి చేశారు. దీంతో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి వరించింది. తొర్రూరు కేంద్రంగా ఆర్యవైశ్య సంఘాల పటిష్టతకు పాటుపడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్యులందరికీ సుపరిచితులుగా గౌరీశంకర్ తనదైన ముద్ర వేసుకున్నారు. గౌరీశంకర్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదవి తిరిగి రావడం పట్ల జిల్లాలోని ఆర్యవైశ్య సంఘాల బాధ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తల్లాడ వెంకట్రామారావు, ప్రధాన కార్యదర్శి వేమిశెట్టి కిషోర్, కోశాధికారి సామ రామ్మూర్తి, పూర్వ బాధ్యులు నాళ్ల నరసింహారావు, వజినపల్లి అనిల్ కుమార్, పువ్వాడ హరి ప్రసాద్, చీదర వీరన్న, వజినపల్లి దీప, తల్లాడ పావని, చీదర నీలిమ తోపాటు వివిధ మండలాల బాధ్యులు ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరీశంకర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల నిరంతర సేవల ఫలితంగా తనకు మరోసారి రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు పదవి రావడం సంతోషాన్ని కలిగించిందన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. మహబూబాద్ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాష్ట్ర మహాసభ లక్ష్యాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా, ఆర్యవైశ్య కులస్తులకు అన్ని రకాల అండదండలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తానని గతంలో కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని చెప్పారు. మహాసభ రాష్ట్ర కార్యవర్గం నూతనంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల విజయవంతంలో సంపూర్ణ భాగస్వామిగా నిలుస్తానని, తనకు అండగా నిలిచిన అన్ని మండలాల, ప్రధానంగా తొర్రూరు ఆర్యవైశ్య సంఘాల బాధ్యులు, కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలెక్షన్స్ -2026

భానుపురి/సూర్యాపేట టౌన్



అండర్ 9,15. బాల, బాలికలకు చెస్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 31వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్స్ బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపించబడతారని మరియు షీల్డ్స్, ప్రశంసా పత్రాలు అందిఇస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులను ఉపసంహరించుకోవాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



ప్రముఖ మీడియా విశ్లేషకుడు, విశ్రాంత ఆచార్యులు నాగేశ్వర్ పై ఆంధ్రప్రదేశ్ లోని వివిధ పోలీసు స్టేషన్లలో బనాయించిన కేసులను ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ సోమయ్య, ఎస్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆచార్య నాగేశ్వర్ జర్నలిజం అధ్యాపకునిగా ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు, సివిల్ సర్వెంట్స్ మొదలు రాజకీయ నాయకుల వరకు వివిధ అంశాలపై శిక్షణనిస్తూ పాలకులు ఎవరైనా నిక్కచ్చిగా, సామాజిక కోణంలో తన అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులతో సహా రాష్ట్రంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఏదోఒక సందర్భంలో ఆయన సలహాలు తీసుకున్నవారే. ఒక టివి ఛానల్ ఇంటర్వ్యూలో నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు అసభ్యంగానో, వ్యక్తిగత విమర్శలో కావు. ఆయన వ్యాఖ్యలు నచ్చనివారు ప్రజాస్వామ్యయుతంగా ఖండించవచ్చు. తన వ్యాఖ్యలపై అభ్యంతరాలు వ్యక్తమైన వెంటనే వాటిని వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినా ఆయనపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని ప్రయత్నించడం విజ్ఞత అనిపించుకోదు. ఈ చర్య మీడియా స్వేచ్ఛపై దాడిగానే భావించాల్సి ఉంటుంది. ఇది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని కేసులను ఎత్తివేసి ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని కోరుతున్నాము.